22న నరసింహ స్వామి జయంత్యుత్సవాలు

తెలుగు యూనివర్సిటీ, మే 18 : రెడ్‌హిల్స్‌లోని శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో 22న బుధవారం నరసింహస్వామి జయంతి మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బాబూరావు, అర్జున్, సన్నీ, గిరిధర్ తెలిపారు. బుధవారం ఉదయం నుంచి జరగనున్న పూజా కార్యక్రమాలలో భాగంగా అభిషేకం, హోమం, సత్యనారాయణ స్వామి వ్రతంతో పాటు సాయంత్రం పల్లకి ఊరేగింపు, హరతి, నైవేద్యం సమర్పణ, భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.

వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

చిక్కడపల్లి,మే18 : చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలను ఈ నెల 22 నుంచి 31 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక వంశీయుడు జి. శ్రీనాథ్‌గౌడ్, కార్యనిర్వాహణాధికారి కె. రామంజనేయులు తెలిపారు. శనివారం దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 26న స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

శ్రీ విశ్వబ్రాహ్మణ సమైక్య సంఘం ఆధ్వర్యంలో శనివారం అంబర్‌పేట డివిజన్ అన్నపూర్ణనగర్‌లో వీర బ్రహ్మంద్ర స్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు విజయ్‌కుమార్, బి.పద్మావెంకట్‌రెడ్డి, నాయకులు దుర్గా ప్రసాద్ రెడ్డి, నాగభూషణంచారి, శంకర్‌గౌడ్ హాజరై పూజలు చేశారు. సంఘం వ్యవస్థాపకులు అర్నాజీ జైన్‌కుమార్, చైర్మన్ శ్రీరామచారి, ప్రతినిధులు శ్రీకాంత్‌చారి, ఆనంద్‌చారి, స్వామిచారి, రామకృష్ణచారి, కృష్ణాచారి, రవీందర్‌చారి తదితరులు పాల్గొన్నారు. – గోల్నాక, మే 18

మధుమేహంపై అవగాహన పెంచుకోవాలి

కాచిగూడ,మే 18: మధుమేహంపై అవగాహన లేక ప్రజలు అనేక ఆనారోగ్య సమస్యలకు గురవుతున్నారని హ్యూమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండ శ్రీనివాస్ రావు తెలిపారు. శనివారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. 80శాతం మందికి ఎఫ్‌బీఎస్ 120 నుంచి 170వరకు, పీఎల్‌బీఎస్ 190 నుంచి 280 వరకు నార్మల్ కంటే ఎక్కువగా ఉంటుంది. ప్రధాన కారణం మధుమేహంపై ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం, ఆహార నియమాలు పాటించకపోవడం, ప్రతి రోజూ వ్యాయామం చేయకపోవడమేనని పేర్కొన్నారు. మధుమేహం ఉన్నవారు ఆనారోగ్య సమస్యలకు గురికాకుండా హ్యూమానిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాయామం, ఆహార నియమాలపై కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9949238492లో సంప్రదించాలని కోరారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరించండి

- రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు.. ఆపై అక్రమ పార్కింగ్
- ట్రాఫిక్‌తో రాంనగర్ వాసుల ఇబ్బందులు
- అధికారులు పట్టించుకోవాలని వేడుకోలు

రాంనగర్ మార్గంలో ఫుట్‌పాత్‌ను అక్రమించిన వ్యాపారస్తులు

ముషీరాబాద్, మే 18: రాంనగర్ చౌరస్తాకు ఇరువైపులా ఫుట్‌పాత్ ఆక్రమణల కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం వేళల్లో చౌరస్తా దాటి వెళ్లడం వాహనదారులకు కష్టతరంగా మారుతుంది. రాంనగర్ చౌరస్తా నుంచి రాంనగర్ గుండు వైపు, చేపల మార్కెట్ వైపు, పార్సిగుట్ట రోడ్డు ప్రారంభంలో ఫుట్‌పాత్ ఆక్రమణలు చోటుచేసుకోవడంతో నిత్యం వాహనదారులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇటు ట్రాఫిక్, అటు జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఫుట్‌పాత్ ఆక్రమణలపై చర్యలు తీసుకోకపోవడంతో వ్యాపారాలకు అడ్డు అదుపు లేకుండాపోతుంది.

చిక్కంతా అక్కడే.. రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌ల పైనే ఎదురెదురుగా వ్యాపారాలు కొనసాగుతుండటం, టిఫిన్ సెంటర్లకు వచ్చే వారి వాహనాల అక్రమ పార్కింగ్‌తో వాహనాలు సాఫీగా ముందుకు సాగని దుస్థితి నెలకొంది. ఇక ఉదయం సాయంత్రం వేళల్లో రోడ్డును సగం వరకు ఆక్రమిస్తూ టిఫిన్ సెంటర్ల వద్ద పార్కింగ్ చేయడం అసలు సమస్యకు కారణమవుతుంది.

ట్రాఫిక్‌ను కమబద్ధీకరించాలి

రాంనగర్‌లో అక్రమ పార్కింగ్, ఫుట్‌పాత్‌ల ఆక్రమణల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. సాయంత్రం అయితే చాలు రోడ్డు దాటలేని పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్‌ను కమబద్ధీకరించాలి.

– బాలు, రాంనగర్

21న.. పురస్కారాలు ప్రదానం

రవీంద్రభారతి, మే18 : సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఫౌండేషన్, శ్రీభారతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎన్టీఆర్, ఏఎన్‌ఆర్, కృష్ణ, దాసరి నారాయణ రావుల పురస్కారాలు –2024, సీల్‌వెల్ సినీ సుస్వరాలు కార్యక్రమం రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో నిర్వహిస్తున్నట్లు సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ఆమని తెలిపారు. ప్రముఖ సినీనటుడు ఎ. మురళీమోహన్, సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, నిర్మాత దర్శకుడు బొమ్మకు మురళీ లకు పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్త, టాస్క్ ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి విచ్చేసి పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం సీల్‌వెల్ సుస్వరాలు అమని బృందంచే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

కోడ్ ముగియగానే పబ్లిక్ ప్రొక్యూర్మెంట్ అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రతోట రాజశేఖర్

రవీంద్రభారతి, మే18 : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియగానే ప్రభుత్వం పబ్లిక్ ప్రొక్యూర్మెంట్ పాలసీని అమలు చేయాలని కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియా దళిత్ ఇండస్ట్రీ నేషనల్ చైర్మన్ ఎర్రతోట రాజశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్ ఎస్‌ఎమ్‌ఈడీ చట్టాన్ని పునరుద్ధరించి దళిత, ఆదివాసి పారిశ్రామికవేత్తల అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. తమకు దక్కాల్సిన రూ. 20వేల కోట్ల నిధులను కేటాయించాలని తెలిపారు. భూదాన్ పోచంపల్లిలో సిల్క్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్న యోచనను స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ దళిత్ ఇండిస్ట్రీ ప్రతినిధులు ప్రశాంత్, లక్ష్మణ్, తిరుపతయ్య, ధరణి తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటిని చూపిస్తున్న అపార్ట్‌మెంట్ వాసులు

నెలరోజులుగా.. కలుషిత నీరు

- స్థానికుల అవస్థలు .. పట్టించుకోని అధికారులు

అంబర్‌పేట, మే 18 : గోల్నాక డివిజన్ సీపీఎల్ రోడ్డులో పెట్రోల్ బంక్ పక్కన ఉన్న సాయిదీప్ అపార్ట్‌మెంట్ లో 13 కుటుంబాలు ఉంటున్నాయి. నెల రోజులుగా తాగునీరు కలుషితమై వస్తుండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. కొందరు అనారోగ్యంతో దవాఖానల్లో చేరారు. ఈ సమస్యను పరిష్కరించాలని వాటర్‌వర్క్స్ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కావడంలేదని వాపోతున్నారు. వాటర్‌వర్క్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డ్రైనేజీ మ్యాన్ హోల్ నిండి సీపీఎల్ రోడ్డులో గల సాయిదీప్ అపార్ట్‌మెంట్‌కు చెందిన మంచినీటి ట్యాంకులోకి, బోరింగ్‌లోకి వస్తున్నది. అపార్ట్‌మెంట్ వాసులు ట్యాంకులోని కలుషితనీరు, బోరింగ్ నీటిని వాడుకోలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఇతర అవసరాల కోసం ప్రైవేటు ట్యాంకర్ లను ఆశ్రయిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని వాటర్‌వర్క్స్ అధికారుల దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. డ్రైనేజీతో నిండిన మ్యాన్‌హోల్ వల్లనే ఈ సమస్య తలెత్తుతుందని, దాన్ని శాశ్వతంగా మూసివేస్తేనే పరిష్కారం లభిస్తుందని ఇప్పటికైనా అధికారులు సమస్యను పరిష్కరించాలని స్థానికులు టి. రాజేందర్‌రెడ్డి, టి.హర్షవర్ధన్‌రెడ్డి కోరారు.

అలరించిన గజ పూజోత్సవం

గజపూజోత్సవంలో భాగంగా భరత నాట్య ప్రదర్శనలో కళాకారిణులు

రవీంద్రభారతి, మే18 : సాత్విక స్కూల్ ఆఫ్ భరత నాట్యం, కర్ణాటక సంగీతం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం రవీంద్ర భారతిలోని ప్రధాన కళావేదికపై గజపూజోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆనందశంకర్ జయంత్, విశిష్ట అతిథిగా గిరిజారామస్వామి హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వాతిక స్కూల్ ఆఫ్ భరత నాట్య అకాడమీ శిష్య బృందంచే గజ పూజోత్సవ భరత నాట్య నృతాన్ని ప్రారంభించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. ప్రాచీన లలిత కళలు మన దేశ వారసత్వ సంపదని, ఈ కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత నాట్యగురువులపై ఉందని పేర్కొన్నారు. రోబోయే తరాలకు ప్రాచీన కళలు, సంస్కృతిపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. పాశ్చాత్య సంస్కృతిని విడనాడి మన పూర్వీకుల లలిత కళలను తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, నాట్య గురువులు కమల నేమని, డా. సత్య తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు స్వాతిక స్యూల్ ఆఫ్ డ్యాన్స్ అకాడమీ శిష్య బృందం ప్రదర్శించి గజపూజోత్సవ భరత నాట్యకం వీక్షకులను అలరించింది.

బస్తీల్లో పేరుకుపోయిన మట్టి తొలగింపు

ప్రభుత్వ దవాఖాన ఎదురుగల్లీలో పేరుకుపోయిన బురదను తొలగింపజేస్తున్న బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

అంబర్‌పేట, మే 18 : భారీ వర్షానికి బాగ్ అంబర్‌పేట డివిజన్‌లోని బుర్జుగల్లీ, ప్రభుత్వ దవాఖాన ప్రాంతాలలో బురద, మట్టి చేరింది. స్థానికులు నడవడానికి వీలు లేకుండా రోడ్డును బురద కప్పేసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ బి.పద్మ, సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి శనివారం ఆ బస్తీలకు వెళ్లారు. పారిశుధ్య కార్మికులను పిలిపించి రోడ్లపై చేరిన బురద, మట్టి, చెత్తను తొలగింపజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో ఎక్కడ మట్టి, చెత్త, బురద పేరుకుపోయినా తొలగింపజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ కాశ్వరెడి, జీహెచ్‌ఎంసీ సిబ్బంది రవి, లక్ష్మణ్, బీఆర్‌ఎస్ నాయకులు గోవిందు అర్జున్ పాల్గొన్నారు.

లంగర్‌హౌస్‌లో కన్యకాపరమేశ్వరి జయంతి

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ బాపూనగర్‌లో ఉన్న ఆర్యవైశ్య సంఘం భవనంలో శనివారం కన్యకా పరమేశ్వరి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ లోక్‌సభ కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి, నాయకులు నాగేంద్ర ప్రకాశ్ రెడ్డిలను సంఘం నాయకులు సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు గోపిశెట్టి బాబూరావు, ప్రధాన కార్యదర్శి దశరథం, కోశాధికారి సుధాకర్, ఉపాధ్యక్షులు వెంకటేశ్‌గుప్తా పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, మే 18

సమస్యల పరిష్కారానికి కృషి

నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. శనివారం సాయంత్రం మెహిదీపట్నం హు మాయూన్‌నగర్‌లో ఉన్న ఎ మ్మెల్యే కార్యాలయంలో ఆసిఫ్‌నగర్ డివిజన్ ఎంఐఎం నాయకుడు ఎండీ మూసా ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌ను కలిసి డివిజన్‌లోని సమస్యలపై చర్చించారు. మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.

– మెహిదీపట్నం, మే 18

ఎమ్మెల్సీ పోలీస్ స్టేషన్ సందర్శన

టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్‌ను ఎమ్మెల్సీ మిర్జా రహమత్‌బేగ్ ఖాద్రి, కార్పొరేటర్ జాకీర్ బాత్రీతో కలిసి సందర్శించారు. సోషల్ మీడియాలో ఆవుల తరలింపుపై వచ్చిన పోస్ట్‌కు సంబంధించి టప్పాచబుత్ర పోలీసులు తనిఖీలు చేపట్టిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ రహమత్ బేగ్ కుల్సుంపురా ఏసీపీ మునావర్‌తో టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్‌లో చర్చించారు. ప్రజల శాంతి, భద్రతలను పరిరక్షించడానికి పోలీసులు కృషి చేయాలని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

– మెహిదీపట్నం మే 18

సుందరయ్య పార్కులో చేరిన వరదనీటిని తొలగించాలి

పార్కులో వాకింగ్‌ట్రాక్‌పై చేరిన వరద నీరు

చిక్కడపల్లి, మే 18 : బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్క్‌లో వాకింగ్ ట్రాక్ వర్షానికి పూర్తిగా వరదనీటితో నిండిపోయింది, దానిని వెంటనే పునరుద్ధరించాలని హైదరాబాద్ జిందాబాద్ సంస్థ ప్రధాన కార్యదర్శి వీరయ్య అన్నారు. గురువారం వర్షానికి ట్రాక్ మొత్తం వరనీటితో నిండిపోయిందని తెలిపారు. దీంతో వాకింగ్ చేయడానికి వీలు లేకుండా పోయిందని, కోట్లాది రూపాయిలతో పార్కును అభివృద్ధి చేసి వరద నీరు పోవడానికి వీలు కల్పించకపోవడంతో వర్షం వచ్చినప్పుడల్లా ఈ సమస్య ఏర్పడుతుందని తెలిపారు. జీహెచ్‌ఎంసీ అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.

మహిళ దృశ్యం

కార్వాన్, మే18 : మహిళ అదృశ్యమైన ఘటన టప్పాచబుత్రా పరిధిలో జరిగింది. ఎస్‌ఐ అంబేడ్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. తాళ్లగడ్డ అశోక్ విహార్ కాలనీకి చెందిన సంజయ్ కుమార్ సోదరి శశిగుప్తా(51)కు మతి స్థిమితం లేదు. ఈ నెల 13న ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు టప్పాచబుత్రా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. అంబేడ్కర్ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712660446 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

కవాడిగూడలో వ్యక్తి ..

రత్నం

కవాడిగూడ, మే 18: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన గాంధీనగర్ పరిధిలో శనివారం జరిగింది. గాంధీగనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కవాడిగూడ సోమప్ప మట్టంకు చెందిన యాదగిరి సోదరుడు రత్నం(43) వృత్తిరీత్యా పెయింటర్. మద్యానికి బానిసైన రత్నం భార్య మూడేండ్ల కిత్రం వెళ్లిపోయింది. ఈ నెల 4వ తేదీన రత్నం బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు గాంధీనగర్ పోలీసులు వెల్లడించారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అబిడ్స్, మే 18 : వరుసగా వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అశీష్‌కుమార్ యాదవ్ ప్రజలకు సూచించారు. అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడంతో గోషామహల్ నియోజకవర్గం ప్రజలు లోతట్టు ప్రాంతాలకు చెందిన వారు, మూసీ పరీవాహక ప్రాంతాలలో నివసించే వారు వర్షాలు కురుస్తున్న సమయంలో బయటకు రావద్దన్నారు. అదే విధంగా ఏ విధమైన ఇబ్బందులున్నా జీహెచ్‌ఎంసీ కంట్రోల్ రూంకు కాల్ చేయాలని, వారు స్పందించక పోతే తమ టీం అందుబాటులో ఉండి సహాయం అందించేందుకు ముందుకు వస్తుందని అశీష్‌కుమార్ యాదవ్ తెలిపారు.

చలం సాహిత్య సభ..

చలం చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, మే18: జీవజలం చలం సాహిత్య సభ శనివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో చలం మ్యూజింగ్స్–వస్తు రూపాలు' అంశంపై అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. కాత్యాయని, డా.సి.మృణాళిని, పూర్వ సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి విచ్చేసి చలం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. స్త్రీ పురుష సంబంధాలు, జీవన తాత్వికత, సామ్యవాదం వంటి విషయాలను ఎంత తీవ్రంగా చర్చించాడో, సినిమాలు, మూఢభక్తులను అంత తీవ్రంగా అపహాస్యాల పాలు చేశాడని తెలిపారు. టాగూర్, కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావు, శ్రీశ్రీలపైనా, గాంధీపైన ఆయన అభిమానం కూడా ఈ పుస్తకంలో స్పష్టమౌతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాళేశ్వరం శంకరం తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన..

ఆర్యవైశ్య సంఘం, నల్లకుంట ఆధ్వర్యంలో శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవం బాగ్‌అంబర్‌పేటలోని శ్రీషిర్డీ సాయి బాబా మందిరంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలచే సామూహిక కుంకుమార్చన, హారతి, నైవేద్యం, ప్రసాద వితరన గావించారు సంఘం అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్‌గుప్త, ప్రధాన కార్యదర్శి గజవాడ అంజన్‌కుమార్ గుప్త, కోశాధికారి ఉప్పల శివకుమార్‌గుప్త, ఐపీపీ లింగ ప్రకాశ్‌గుప్త, ప్రాజెక్టు చైర్మన్లు జైన శ్రీనివాస్, మహంకాల రమేశ్, ఎ.రామకృష్ణ, పి.చంద్రమౌళి ఉన్నారు.

– అంబర్‌పేట, మే 18

హజ్ యాత్రికులకు మీనాలో జోన్ 5 కేటాయింపు

సమావేశంలో మాట్లాడుతున్న హజ్ ఉమ్రా గ్రూప్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్హాజీ మహమ్మద్ అబ్దుల్ రజాక్ కమర్

సుల్తాన్‌బజార్,మే 18. భారత దేశానికి చెందిన సుమారు 35 వేల మంది ప్రైవేట్ యాత్రికులకు జోన్–5లో స్థలం కేటాయించిందని హజ్ ఉమ్రా గ్రూప్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్హాజీ మహమ్మద్ అబ్దుల్ రజాక్ కమర్ అన్నారు. శనివారం గన్‌ఫౌండ్రీలోని మీడియా ప్లస్ ఆడిటోరియంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన అసోసియే షన్ కార్యదర్శి సిరాజ్‌ఖాన్, కోశాధికారి ఫహీమ్ దయానీలతో కలిసి మాట్లాడుతూ.. ప్రైవేట్ టూర్ ఆపరేటర్లు ఒక నెల క్రితం ఏ,బీ,సీ,డీ కేటగిరి ప్రకారం హజ్ మంత్రిత్వ శాఖకు దరఖాస్తులను సమర్పించడంతో పాటు రుసుమును చెల్లించడం జరిగిందని అన్నారు. దీంతో భారత్–సౌదీ ప్రభుత్వాలు అత్యుత్తమ సేవలను అందించేందుకు ఉమ్మ డి నిర్ణయంలో భాగంగా న్యూ మీనాలో జోన్–5 స్థలం కేటాయించడం అభి నందనీయమని అన్నా రు. ఈ ఏడాది జోన్ ఎంపిక హజ్ టూర్ ఆపరేటర్ల ఆధీనంలో లేనందున, మైనారిటీ మంత్రిత్వ శాఖ, హజ్ మంత్రిత్వం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. అన్ని ప్రైవేట్ హజ్ ఉమ్రా టూర్ ఆపరేటర్లు జోన్ మారినప్పటికీ భారత ప్రభుత్వం వసతి, ఆహారం, ఇతర సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించుకున్నారని అన్నారు. ఎటువంటి తప్పు దోవ పట్టించే ప్రచారానికి గురికావద్దని కోరారు.

రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయండి

లాల్‌బహూదూర్ స్కూల్ పక్కన నూతనంగా వేస్తున్న రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో స్థానికుల ఇబ్బందులను గుర్తించిన కార్పొరేటర్ ఉమాయాదవ్ శనివారం రోడ్డు పనులను పరిశీలించారు. అధికారులు రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కన్నె రమేశ్‌యాదవ్, సంతోష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

– చిగూడ,మే 18

కన్యకా పరమేశ్వరి జయంతి

ముషీరాబాద్, మే 18: రాంనగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు శనివారం రాంనగర్ డివిజన్ పవిత్రానగర్‌లోని సంఘం కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనలు నిర్వహించారు. సంఘం ప్రతినిధులు వెనిశెట్టి అరుణకుమారి, నేతి మహేశ్వరి, ఎర్రం రాణి, చామల అపర్ణ, చందా అనిత తదితరులు పాల్గొన్నారు.

కోఠి.. ఇసా మియాబజార్‌లో..

వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలను ఆర్య వైశ్య సంఘం ఇసా మియాబజార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శనివారం కోఠిలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద నిర్వహించిన ఉత్సవాలలో ఆర్యవైశ్యులు పెద్దెత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై కన్యకాపరమేశ్వరి అమ్మవారిని 102 కిలోల లడ్డూలతో అలకరించారు. ఈ సందర్భంగా అభిషేకాలు, కుంకుమార్చన నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా సంఘం అధ్యక్షుడు కొమిరి శెట్టి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆలంపల్లి రవికుమార్, కోశాధికారి ఎర్రం లక్ష్మణ్ చర్యలు చేపట్టారు.

– సుల్తాన్‌బజార్, మే 18

'చేతిరాతపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి'

కాలిగ్రఫీ శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులతో కార్పొరేటర్ మహాలక్ష్మి, తాండవ కృష్ణ, జీఎస్ గోపాల్‌రెడ్డి తదితరులు

కాచిగూడ,మే 18: చేతిరాత విద్యార్థి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుందని హిమయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్ అన్నారు. కరాటే మాస్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జీవీఆర్ కరాటే అకాడమీలో బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రిఫరీ బోర్డు చైర్మన్ వేమూరి తాండవ కృష్ణ చేత నగరంలోని 65 మంది విద్యార్థులకు 15 రోజుల పాటు ఉచిత కాలిగ్రఫీ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లల చేతిరాతపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అమృత రెడ్డి, శ్యామ్‌కుమార్, హంస, వెంకట్‌రెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాంపల్లి ఆస్పత్రిలో డ్రైనేజీ మరమ్మతులు

మెహిదీపట్నం, మే 18 : నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లో ఉన్న నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో డ్రైనేజీ సరఫరా అస్తవ్యస్తంగా తయారయ్యిందని ఫిర్యాదులు రావడంతో జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు శనివారం మరమ్మతులు చేపట్టారు. నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ ఆదేశాలతో ఎంఐఎం నాయకుడు జాఫర్ ఖాన్ ఈ పనులను పర్యవేక్షించారు.